



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
జనవరి 19, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## హార్వర్డ్ విద్యార్థిగా సీఎం రేవంత్... ప్రత్యేక కోర్సులో చేరిక

**5 రోజుల పాటు కొనసాగనున్న 'లీడర్‌షిప్ ఫర్ ట్వంటీ ఫస్ట్ సెంచరీ' కోర్సు**

**భారతదేశంలో ఇలాంటి కోర్సులో చేరుతున్న తొలి సిట్టింగ్ సీఎంగా గుర్తింపు**

**కోర్సు పూర్తయ్యాక హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ అందుకోనున్న రేవంత్**

హైదరాబాద్, ప్రజాజ్వాల: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా చేరనున్నారు. ఆయన 5 రోజుల పాటు జరిగే ఎగ్జిక్యూటివ్ లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌లో పాల్గొనేందుకు తన పేరును నమోదు చేసుకున్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో పదవిలో ఉండగా ఒక ముఖ్యమంత్రి ఇలాంటి ఐవీ లీగ్ యూనివర్సిటీలో నాయకత్వ కోర్సు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. హార్వర్డ్ కెనెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో ఈ నెల 25 నుంచి 30 వరకు ఈ కోర్సు జరగనుంది. 'లీడర్‌షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కేయాస్, కాన్ఫ్లిక్ట్, అండ్ కరేజ్' (21వ శతాబ్దపు నాయకత్వం: అరాజకం, సంఘర్షణ, ధైర్యం) పేరుతో ఈ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నారు. ఈ కోర్సులో భాగంగా తరగతులకు హాజరవడం, అసైన్‌మెంట్లు పూర్తి చేయడం, హోంవర్క్ సమర్పించడం, గ్రూప్ ప్రాజెక్టులలో పాల్గొనడం వంటివి ఉంటాయి. వాస్తవ ప్రపంచంలోని సమస్యలను కేస్ స్టడీస్‌గా తీసుకుని, వాటికి పరిష్కారాలు కనుగొనడంపై ఈ కోర్సులో ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఐదు ఖండాలకు చెందిన 20కి పైగా దేశాల నుంచి సీనియర్ నాయకులు, నిపుణులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొంటారు. కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత రేవంత్ రెడ్డికి హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి సర్టిఫికేషన్ లభిస్తుంది. పదవిలో ఉండగా హార్వర్డ్ సర్టిఫికెట్ అందుకోనున్న తొలి భారత ముఖ్యమంత్రిగా కూడా ఆయన నిలవనున్నారు. ఆధునిక నాయకత్వ విధానాలను అధ్యయనం చేసి, వాటిని తెలంగాణ పాలనలో అమలు చేయాలనే ఉద్దేశంతో రేవంత్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలుస్తోంది.

## పండగ వేళ టీజీఎస్ఆర్టీసీకి రికార్డు స్థాయి ఆదాయం




సంక్రాంతి పండుగ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు కాసుల వర్షం కురిపించింది. పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని ముందుగానే అంచనా వేసి పక్కా ప్రణాళికతో వ్యవహరించిన ఆర్టీసీ యాజమాన్యం, కేవలం ఐదు రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఆదాయం సాధించింది. ఈ నెల 9 నుంచి 13వ తేదీ మధ్య సంస్థకు టికెట్ల విక్రయం ద్వారా ఏకంగా రూ. 67.40 కోట్ల ఆదాయం సమకూరింది. సగటున రోజుకు సుమారు రూ. 13.48 కోట్ల చొప్పున ఆర్జించడం విశేషం. ఈ ఏడాది సంక్రాంతి సెలవులకు తోడుగా వారాంతపు శని, ఆదివారాలు రావడంతో హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులతో బస్సులు కిక్కిరిసిపోయాయి. ఈ రద్దీని తట్టుకునేందుకు టీజీఎస్ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా 6,431 ప్రత్యేక బస్సులను నడిపింది. సాధారణ రోజులతో పోలిస్తే ఈ స్పెషల్ సర్వీసుల ద్వారానే రోజుకు అదనంగా రూ. 2.70 కోట్ల ఆదాయం వచ్చింది. ప్రైవేటు ట్రావెల్స్ అధిక ఛార్జీలు వసూలు చేస్తాయనే భావన, ఆర్టీసీలో సురక్షిత ప్రయాణం వంటి కారణాలతో ప్రజలు ప్రభుత్వ బస్సులకే మొగ్గు చూపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణం అమలవుతున్నప్పటికీ, పండుగ సీజన్‌లో పెయిడ్ ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడం సంస్థకు ఆర్థికంగా కలిసొచ్చింది. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టీజీఎస్ఆర్టీసీకి ఈ ఆదాయం గొప్ప ఊరటనిచ్చింది. పండుగ ముగియడంతో తిరుగు ప్రయాణాల కోసం కూడా ఆర్టీసీ భారీ ఏర్పాట్లు చేసింది. తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఏపీ నుంచి హైదరాబాద్‌కు వచ్చే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రధాన కూడళ్లలో పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసింది. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బస్సుల లభ్యతపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నారు. ఈ పండుగ సీజన్‌లో వచ్చిన ఆదాయంతో భవిష్యత్తులో మరిన్ని ఆధునిక బస్సులను ప్రవేశపెట్టేందుకు రవాణా శాఖ యోచిస్తోంది.

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు

**::: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



**నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్**

**కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం**

**ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి**

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని



## మహా జంగిల్‌రాజ్‌ను అంతం చేయండి

**బీజేపీ డబుల్ ఇంజన్ మోడల్‌ను ఆదరించండి**

**బెంగాల్ ప్రజలకు మోదీ పిలుపు**

సింగూర్: ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చొరబాటుదార్లను కాపాడుతూ దేశ భద్రతతో ఆటలాడుతున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని పశ్చిమ బెంగాల్ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. "రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొల్పాలంటే

# కాంగ్రెస్‌లో చేరి తప్పు చేశా: ఎమ్మెల్యే

**సంచలన వ్యాఖ్యలు చేసిన పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి**

**అనుచరులతో నిర్వహించిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేసిన వైనం**

**మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం : మహిపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు : పటాన్‌చెరు శాసనసభ్యుడు మహిపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరడం తప్పిదమని ఆయన పేర్కొన్నారు. పటాన్‌చెరులోని జీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఆనాటి పరిస్థితుల ప్రభావంతో కాంగ్రెస్ పార్టీలో చేరి ఒక తప్పుడు నిర్ణయం తీసుకున్నానని, దానివల్ల నియోజకవర్గానికి, ప్రజలకు, తనకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఆయన అన్నారు. భారత రాష్ట్ర సమితి నుండి మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నట్లు తెలుస్తోంది. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో ఉన్న 104 మంది కౌన్సిలర్లను గెలిపించేందుకు విభాగాల వారీగా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించినట్లు సమాచారం. ఈ సమావేశానికి మీడియాను అనుమతించలేదు, కేవలం అనుచరులతో మాత్రమే ఎమ్మెల్యే సమావేశమయ్యారు. అయితే, సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వెలుగులోకి రావడంతో రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.





## మిన్నెపోలిస్‌లో వలసల రగడ

**వ్యతిరేక, అనుకూల వర్గాల ఘర్షణ**

మిన్నెపోలిస్: ట్రంప్ సర్కారు వలసల అణచివేత చర్యలపై అమెరికాలో మిన్నెసోటా రాష్ట్రంలోని మిన్నెపొలిస్ అట్టుడుకుతోంది. వలసల వ్యతిరేక, అనుకూల వర్గాల నడుమ ఘర్షణలు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు



# ఫిబ్రవరిలో మున్సిపోల్స్

## మేడారంలో కేబినెట్ కీలక నిర్ణయాలు

**116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికల నిర్వహణ**

**బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ టూరిజం సర్క్యూట్**

**మెట్రో రెండో దశ భూసేకరణకు రూ.2,787 కోట్లు**


**మహాత్మాగాంధీ వర్సిటీలో లా, ఫార్మసీ కళాశాలలకు అనుమతి**


**వెల్లడించిన మంత్రులు పొంగులేటి, కోమటిరెడ్డి, సీతక్క**

హైదరాబాద్: రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లతో వాటిలోని 2,999 వార్డులు/డివిజన్లకు వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా శికిలమెట్ల సతీష్ నాయి

## ::: నియామక పత్రం అందించిన రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా కే పి ఆర్ ఎస్టేట్ అధినేత, సంస్థాన్ నారాయణపురం మండలం నాగమొని గూడెం గ్రామానికి చెందిన శికిలమెట్ల సతీష్ నాయి నియామకమయ్యారు ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న నియామక పత్రాన్ని అందించారు, శికిలమెట్ల సతీష్ మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ నన్ను మునుగోడు నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, మునుగోడు నియోజకవర్గంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీని బలోపేతం చేస్తానని అన్నారు, చౌటుప్పల్, చండూరులో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు

# నూరేళ్ళ త్యాగాల స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతాం

## ::: సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 18 : భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) 100 వసంతాల ముగింపు సందర్భంగా ఖమ్మం లో జరిగే భారీ బహిరంగసభ కు చౌటుప్పల్ నుండి సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు తరలివెళ్లారు. చౌటుప్పల్ లో మాజీ ఎంపీ. తెలంగాణ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ 100 సంవత్సరాల ముగింపు సభకు చౌటుప్పల్ నుండి సిపిఐ శ్రేణులు తరలి వెళ్లడం జరిగిందని. ఖమ్మం లో జరిగే సభ భవిష్యత్ కమ్యూనిస్ట్ పోరాటాలకు ఒక మార్గానిర్దేశం చేసేలా ఉండబోతుందని అన్నారు. నూరేళ్ళ చరిత్రలో సిపిఐ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని, వేలాది మంది అమరుల్ని ఈ దేశం కోసం అర్పించిన చరిత్ర సిపిఐ కి ఉందని, అమరవీరుల త్యాగాల్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ టౌన్ కార్యదర్శి పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, ఏవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొందూరి వెంకటేష్, పిల్లి శంకర్, టంగుటూరు రాములు, నీళ్ల బిక్షపతి, కాకి పాండు, ఎస్ ఎ రహమాన్, బద్దుల సుధాకర్, రొండి నరసింహ, దాసరి అంజయ్య, కడవేరు కౌసల్య, దాసరి మనోహర్, గుండెబోయిన భాస్కర్, దాసరి కృష్ణ, గంగనబోయిన నర్సింహా, కుంటి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఔనత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్

## టిడిపి చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్



వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 18 : స్వర్గీయ నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి పురస్కరించుకుని అదివారం చౌటుప్పల్ పురపాలక పరిధి ఎలిమినేటి మాధవరెడ్డి భవనంలో టిడిపి చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని, ఔనత్యాన్ని ప్రపంచమంతా చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ ఎన్టీఆర్ అని అన్నారు. తెలంగాణ లో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తెచ్చిన ఘనత ఎన్టీఆర్ ది అన్నారు. తెలంగాణలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా చైతన్యవంతులు అయ్యారని పేర్కొన్నారు. పేదల కోసం వృద్ధాప్య పింఛన్, పక్క ఇళ్ల నిర్మాణం, రైతులకు ఉచిత విద్యుత్ తో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో గూడుకట్టుకున్న మహానేత ఎన్టీఆర్ అని వారి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నల్ల పర్వతాలు, ఉపాఅధ్యక్షుడు మారగోని అశోక్ గౌడ్, ఉపాఅధ్యక్షుడు వర్కాల వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి అంజిరెడ్డి, తడక కోటేశ్వర్ బొంగు బాదుషా గౌడ్, పోలోజు గోవిందా చారి, గోసుకొండ వెంకటేష్ తూర్పునూరి శ్రీను గౌడ్, బోదుల గణేష్ చేవగోని రమేష్ గౌడ్, ముత్యాల పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తుల సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదు: భట్టి విక్రమార్క

### నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో ఓ పత్రికలో అడ్డగోలు రాతలంటూ ఫైర్

### కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదన్న డిప్యూటీ సీఎం

### ప్రభుత్వ వనరులు ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని వెల్లడి

కట్టుకథలు, పిట్ట కథలు అల్లి ప్రజలను మభ్య పెట్టేలా కథనాలు ప్రచురిస్తే భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదంటూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఓ పత్రికపై మండిపడ్డారు. నైనీ బొగ్గు గనుల టెండర్ల వ్యవహారంలో తనపై ఆరోపణలు గుప్పిస్తూ ఓ పత్రికలో వచ్చిన కథనంపై భట్టి స్పందించారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆస్తుల సంపాదన కోసమో, వ్యాపారాన్ని విస్తరించుకునేందుకో రాజకీయాల్లోకి రాలేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆస్తులను, వనరులను ప్రజలకు సమానంగా పంచడమే తన లక్ష్యమని ఆయన చెప్పారు. “నైనీ బొగ్గు బ్లాక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే టెండర్లు పిలవాలని సింగరేణి సంస్థకు సూచించాం. టెండర్లను పిలిచింది సింగరేణి సంస్థే తప్ప మంత్రి కాదు. గనులు ఉన్న ప్రాంతం క్లిష్టమైనది కావడంతో ఫీల్డ్ విజిట్ నిబంధన తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోనూ ఇలాంటి నిబంధనలు ఉన్నాయి. సింగరేణి ప్రజల ఆస్తి.. బొగ్గు గనులు ప్రజల ఆత్మ గౌరవం. గద్దలు, దోపిడీదారులు, వ్యవస్థీకృత నేరగాళ్ల నుంచి తెలంగాణ ఆస్తులను కాపాడతాను. మీడియా సంస్థల మధ్య ఉన్న విషయాల్లోకి ప్రజాప్రతినిధులను లాగొద్దు. వ్యక్తిత్వాన్ని హననం చేసే కథనాలు రాసే అధికారం ఎవరికీ లేదు. ఆ మీడియా కథనంలో నా పేరును అనవసరంగా తీసుకువచ్చారు. ఆ పత్రికలో వచ్చిన కథనం వెనుక రాజకీయ ఉద్దేశం ఏమిటో తెలిశాక పూర్తి వివరాలు వెల్లడిస్తా. వైఎస్ రాజశేఖర్ రెడ్డిపై ఉన్న కోపాన్ని ఆయన సన్నిహితుడినైన నాపై చూపిస్తున్నారు. నాయకుల మధ్య విభేదాలు సృష్టించేందుకు కట్టుకథలు రాశారు. ఈ కట్టుకథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు“ అని భట్టి విక్రమార్క అన్నారు.

# ఐఐటీ మద్రాస్, ఐబీఎం క్వాంటం కోర్సులకు పోటెత్తిన ఏపీ యువత...

జాతీయ భద్రతా దళాలు సిద్ధంగా ఉన్నాయని గవర్నర్ కార్యాలయం తెలిపింది. వలసల అణచివేతపై నిరసనల్లో భాగంగా శనివారం మిన్నియాపోలీస్ డౌన్‌టౌన్‌లో నిరసన కారులు పెద్ద సంఖ్యలో చేరారు. వారికి వలసలపై అణచివేతకు అనుకూల ఆందోళనకారులు తారసపడ్డారు. దీంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ మొద లైంది. ఒకరిపై ఒకరు స్నో బాల్స్, ఇతర నీటి బెలూన్లను విసురుకున్నారు. ముసుగులు ధరించిన ఇమ్మిగ్రేషన్ అధికారులు ఇళ్ల నుంచి, కార్ల నుంచి ప్రజలను బయటకు లాగడమే కాక.. దూకుడుగా వ్యవహరి స్తున్నారని నిరసనకారులు విమర్శించారు. తక్కువగా ఉన్న అనుకూల సమూహాన్ని తరిమికొట్టిన నిరసన కారులు, అనుకూల ఆందోళనకారుల్లో ఒకరైన జేక్‌లాం గ్‌ను పట్టుకుని దాడిచేశారు. గతేడాది జనవరి 6న అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ క్షమాభిక్ష ప్రసాదించిన వారిలో జేక్ ఉన్నారు. ఆయన బేస్‌బాల్ బ్యాట్‌తో అధికారిపై దాడి చేయడం సహా పలు నేరాలకు పాల్పడినట్లు అభియోగాలున్నాయి. క్షమాభిక్షతో బయటికి వచ్చిన జేక్.. ఫ్లోరిడాలోని యూఎస్ సెనేట్‌కు పోటీ చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. మిన్నెపొలిస్, సెయింట్ పాల్ జంట నగరాల్లో వలసలపై అణచివేత చర్యల్లో భాగంగా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం ఇటీవల 2వేల మందికి పైగా ఫెడరల్ అధికారులను తరలించింది. ఇమ్మిగ్రేషన్ అమలును వేగవంతం చేసింది. నాటి నుంచి ప్రతిరోజూ నిరసనలు జరుగుతున్నాయి. ట్విన్ సిటీస్‌లో జరుగుతున్న ఇమ్మిగ్రేషన్ ఆపరేషన్‌లో ఇటీవల ఒక మహిళ మరణించింది. అమెరికా పౌరురాలైన ఆమెను జనవరి 7న జరిగిన ఘర్షణలో ఇమ్మిగ్రేషన్ అధికారులు కాల్పి చంపారు. దీంతో శనివారం అధికారులు శాంతియుతంగా నిరసనకారులపై ఎలాంటి నిర్బంధం, టియర్ గ్యాస్‌ను కూడా ప్రయోగించలేదు. మిన్నెసోటా స్టేట్ ప్రజల ప్రాణాలు, ఆస్తులు కాపాడటానికే కాదు, శాంతి యుతంగా సమావేశమయ్యే ప్రజల హక్కులకు మద్దతు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని డెమోక్రటిక్ గవర్నర్ టిమ్ వాల్జ్ తెలిపారు. అయితే, దేశంలో ఉండటానికి హక్కు లేని అక్రమ వలసదారుల అరెస్టు, నిర్బంధం బహిష్కరణ కోసం తాము పోరాడుతూనే ఉంటామని హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ అసిస్టెంట్ సెక్రటరీ ట్రిసియా మెక్‌లాఫ్లిన్ అన్నారు.



## రాష్ట్ర కురుమ ఆత్మీయ సమ్మేళనంలో డా, ర్యాకల శ్రీనివాస్‌కు మెమొంటో అందజేసిన ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య - క్యామ మల్లేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ నాగోల్ లో స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికైన కురుమ మరియు ఉప సర్పంచ్ లకు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర కురుమ ఆత్మీయ సమ్మేళనం లో తాజ్ పూర్ గ్రామ సర్పంచిగా ఘన విజయాన్ని అందించిన కురుమ యువ చైతన్య జిల్లా నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని ఘనంగా సన్మానించి, మెమొంటో అందించిన రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు క్యామ మల్లేష్, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య రాష్ట్ర కురుమ సంఘం ఆత్మీయ సమ్మేళనంలో కురుమల ఆర్థిక, సామాజిక, రాజకీయ, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. కురుమ కులస్తుల మధ్య ఐక్యతను, పరస్పర సహకారాన్ని పెంపొందించుకోవాలని పలువురు నాయకులు మాట్లాడారుద



## ఘనంగా పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 18 : మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి పబ్బు రాజు గౌడ్ ఆదివారం (పి ఆర్ జి టీం) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో గల అమ్మానాన్న అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం పబ్బు రాజు గౌడ్ కి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు. పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, చౌటుప్పల్ మండల, మున్సిపాలిటీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 18...లాలాపేట్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లాలాపేట్ లోని ప్రధాన రహదారిపై ఆదివారం అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం మహాభాగ్యం అని శాశ్వత గౌరవ అధ్యక్షులు నేతి రాములు గుప్త పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహిస్తున్న కార్యక్రమంలో వందలాది మంది కి అన్నదానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మడిపడిగ శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులు ఎలగందుల లక్ష్మణ్ గుప్తా, పందిరి సాంబశివరావు గుప్తా, ప్రధాన కార్యదర్శి ఇంగు వెంకటేశం గుప్తా, కోశాధికారి చిదిరె వీరభద్రయ్య, అదనపు కోశాధికారి నీలా రమేష్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## పబ్బు రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ జువ్వి నర్సింహ్మా

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 18 : కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ జన్మదిన వేడుకలు చౌటుప్పల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. లక్కారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో పబ్బు రాజు గౌడ్ కు ధర్మోజి గూడెం సర్పంచ్ జువ్వి నర్సింహ్మా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో సత్కరించారు. పండ్ల బొకేను బహూకరించారు. రాబోయే రోజుల్లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఊదరి శ్రీనివాస్, ఐతరాజు శారద లింగస్వామి, రాచకొండ భార్గవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంత బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు
# రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : డా. పద్మశ్రీ నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం రోజు శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనీ మియాపూర్ డివిజన్ పరిధిలోని సోనీ గార్డెన్స్ లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమానులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం , అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఏఐసీసీ కార్యదర్శి ఒరిస్సా రాష్ట్ర ఇంచార్జి జెట్టి కుసుమ కుమార్, పీసిసి ప్రధాన కార్యదర్శి , శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, యంబిసి చైర్మన్ జెరిపేటి జైపాల్, కమ్మ సంఘాల సమాఖ్య సలహాదారులు కలగర శ్రీనివాసరావు, అధ్యక్షులు బొడ్డు రవిశంకర్, ప్రధాన కార్యదర్శి గంగవరపు రామకృష్ణ ప్రసాద్, వినోద్ రావు, మాజీ కార్పొరేటర్ యం భానుప్రసాద్, వురిటి వెంకట్ రావు, నల్ల సంజీవరెడ్డి, నడిమిటి కృష్ణ, శిరీష సత్తూర్ తదితరులు పాల్గొని యన్ టి ఆర్ విగ్రహం కి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యన్ టి ఆర్ అభిమానులు పాల్గొని ఉత్సాహంగా 101 యూనిట్ల రక్తదానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమంలో 1500 మంది అభిమానులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వక్తలు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినీరంగంలో సమాజ నిర్మాణానికి దోహదపడే సినిమాల ద్వారా, రాజకీయాల్లో సంచలనాత్మక మార్పులు, బి సిల కి రాజ్యాధికారం లో భాగస్వాములను చేసిన తీరు బృహత్కరమైన వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఎన్టీఆర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంను శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మన్నేపల్లి సాంబశివరావు, కావూరి ప్రసాద్, మధు, రాజేంద్ర ప్రసాద్, ఆనంద రావు, సురేష్ తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

# 231 మందుబాబులపై కేసు నమోదు

### ::: సైబరాబాద్ లో వీకెండ్‌స్పెషల్ డ్రంక్ & డ్రైవ్



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్‌లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 187 ద్విచక్ర వాహనదారులు, 15 ఆటోలు, 29 కార్లు, వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 203 మంది ఎంజి/100 ఎంఎల్ నుంచి 200 ఎంజి/100 ఎంఎల్ మధ్య, 16 మంది 201 ఎంజి/100 ఎంఎల్ నుంచి 300 ఎంజి/100ఎంఎల్ మధ్య, 12 మంది 301 ఎంజి/100 ఎంఎల్ నుంచి 550 ఎంజి/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత 2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది.గత వారం (12.01.202617.01.2026)లో మొత్తం 45 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి. 05మందికి జరిమానా, సోషల్ సర్వీస్, 40 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.

# అమావాస్య పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ





వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 18 : ఆదివారం భానువాసరే పుష్యమాసం శుక్ల పక్షం అమావాస్య పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ సూర్య భగవానుని విశిష్టత :ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. అనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ట్రస్టీ గట్టు రాజేందర్, చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, వోడ్నాల శ్రీనివాస్, వడ్ల గట్ట శంకర్, భారతాల రాజ సాగర్–గీత, పెద్ది శ్రీనివాస్,ఎలిమిల్ల సత్యనారాయణ,చెన్నూరి శ్రీధర్ నాగేశ్వర్–,ప్రవీణ్, గుండ శ్రీనివాస్, పూర్ణ చందర్ పాల్గొన్నారు.

**నూతనశీగా ఎన్నికైన జర్నలిస్ట్ కార్యవర్గానికి సన్మానం**

ఇటీవల ఎన్నికైన జగిత్యాల ప్రెస్ క్లబ్ టి యూ డబ్ల్యూ జె అధ్యక్షులు ఎల్లాల రాజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందుకూరి శశిధర్ తదితర కార్యవర్గ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది.

# నూతనంగా సౌదీ వెళ్ళే కార్మికులు మత్తు పదార్తాలకు దూరంగా ఉండాలి

### జిడబ్ల్యూఏసి సౌదీ అరేబియా టీం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 18 : సౌదీ అరేబియా దమ్మామ్ లో జిడబ్ల్యూఏసి వ్యవస్థాపకులు దొనికిని కృష్ణ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున తెలుగు ప్రవాసీలు గల్ఫ్ సమస్యల పై ఒక కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన తెలుగు వారు ఇతర గల్ఫ్ దేశాలకు కొత్తగా వెళ్లేవారు ఎవరైనా తాగుడుకు బానిసలు కావద్దని కోరుతున్నాము. మీరు ఏ దేశానికీ వెళ్తున్నారు? ఏజెంట్ పేరు మీరు ఏం పని మీద పోతుంద్రు ఏ ఫ్లైట్ డీటెయిల్స్ పేపర్ లో రాసి మీ గ్రామపంచాయతీలో సర్పంచ్ కు ఇచ్చి రాగలరు. ఎందుకంటే చాలా మంది ఏజెంట్ చేతిలో మోసానికి గురి అవుతున్నారు. ఇలాశీటి సమస్యలు రోజు మేము ఎన్నో సమస్యల మీద మాట్లాడుతున్న అయినా గాని ఎవరు వినడం లేదు. కావున మీ వీసా నీ ప్రాసెస్ మెదలు అయ్యే నాటికీ ఇంటికాడ తాగడం, మత్తు పదార్తాలు తీసుకోవడం, గుల్కారం అన్ని బందు చేయండి. ఇక్కడికి వచ్చిన తర్వాత మీకు ఏదైనా జరగరాని జరుగుతే మీ గ్రామ పంచాయతీకి వెళ్లి ఆ డీటెయిల్స్ తెలుసుకొని మాకు చెప్తే మిమ్మల్ని తొందరగా కనిపెట్టి మీ ఫ్యామిలీకి అప్పజెప్పడం జరుగుతుంది. ఎందుకంటే కన్న బిడ్డలను, కన్న తల్లిదండ్రులను, కట్టుకున్న భార్యను వదిలేసి కానరాని దేశం వచ్చి ఇబ్బందులు పడుతున్న ఎంతోమంది గల్ఫ్ కార్మికులు రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నారు. ఏజెంట్ చేతిలో మోసాలు ఎక్కువైతున్నాయి. గల్ఫ్ కు కొత్తగా వచ్చిన వాళ్ళు పాస్పోర్టు, జిరాక్స్ లు గాని మీ అకామా జిరాక్స్ లు గాని ఇతరులకు ఇవ్వకూడదు. ఎందుకంటే ఆ పేర్ల మీద సిమ్ కార్డులు తీసుకొని మిమ్మల్ని మోసాలు చేయడం జరుగుతుంది. కావున ఇట్టి కొత్తగా గల్ఫ్ వచ్చేవారు పై జాగ్రత్తలు తప్పకుండ తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జిడబ్ల్యూఏసి సౌదీ టీం లక్ష్మీనారాయణ, కచ్చకాయల మోహన్, రాజు పెప్పీ, చెన్నం శెట్టి శ్రీనివాస్, సంద సామి, ప్రవీణ్ రెడ్డి, ఆకుల ఆది రెడ్డి, శివ, లింగం చారి, దేవదాస్ కురుమ, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.





# చౌటుప్పల్ ఇండియన్ గ్యాస్ వారి సేవలు సద్వినియోగం చేసుకోండి

### ::: సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో చౌటుప్పల్ ఇండియన్ గ్యాస్ వారు మన గ్రామానికి విచ్చేసి తేదీ19-01-2026 రోజున ఉదయం 7 గంటల నుండి ఇంటింటికి తిరుగుతూ.240/కట్టుకొని 5 సంవత్సరాలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నారు. కావున ఈ యొక్క సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలియజేస్తున్నాము.



## అమ్మవారి దయ, కరుణాకటాక్షాలు అందరిపై ఉండాలి : కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయిదుర్గం లోనీ కట్ట మైసమ్మ ఆలయంలో ఆదివారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రజలు సుఖ సంతోషాలతో ఆరోగ్యాలతో ఉండేలా చూడాలని వేడుకున్నానని తెలిపారు. గ్రామ దేవతలను పూజించడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలలో భాగమని అన్ని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ లో ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ముందుంటానని అన్నారు..ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు,స్థానిక నేతలు, కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## శిల్పారామం లో సందర్శకులను ఆకట్టుకున్న భరతనాట్య ప్రదర్శనాలు

మాదాపూర్ వార్త మిర్రర్ : శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతికభరతనాట్య ప్రదర్శనలో కార్యక్రమాలలో భాగంగా ఆదివారం శ్రీమతి వైదేహి సుభాష్ శిశయ్ బృందం కుమారి ప్రాణ్యసాత్విక మరియు శ్రీ మణిప్రసాద్ తమ భరతనాట్య ప్రదర్శనలో సకలగణాధి, శివ పంచాక్షరీ, పదం తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. కుమారి గరిమెళ్ళ నాగ లక్ష్మి సాహితి , ఆంగికం స్కూల్ అఫ్ డాన్స్ వారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, శ్లోకముల, శ్రీ విఙ్ఞారాజం భజే, రంగాపురం విహార, కళ్యాణ రామ , ఆండాళ్ కౌతం, గరుడ గమన, బృందావని తిల్లాన, నర్సింహా కౌతం శ్రీ రామ చంద్రునకు అంశాలను గరిమెళ్ళ నాగ లక్ష్మి సాహితి, వినూత్న, రుత్విక, ఆద్య, అక్షర భార్గవి, ఆరాధ్య, శశి, మోక్ష లు ప్రదర్శించి మెప్పించారు.



## కల్వకుర్తిలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కల్వకుర్తి జనవరి 18 : వార్త మిర్రర్ ప్రతినిధి:కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి వేడుకలను విజయవంతం చేశారు.వేడుకల సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డికి కార్యకర్తలు గజమాలతో ఘనంగా సత్కారించాడు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో కార్యకర్తలు రక్తదాన కార్యక్రమం చేపట్టి ప్రజలకు మంచి సందేశం అందించారు. పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొనగా, డీజే లతో,నినాదాలతో వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నాయకత్వంలో కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని కొనియాడారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎమ్మెల్యే చేస్తున్న సేవలను వారు ఈ సందర్భంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూడ కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మరింత చేరువయ్యేలా పని చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే పార్టీ కార్యకర్తలు ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉండి సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, యువజన నాయకులు, మహిళా కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కుమ్మర్లు రాజకీయంగా చైతన్యం కావాలి

### తార్నాకలో ఘనంగా కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు

తార్నాక, వార్త మిర్రర్ జనవరి 18 : కుమ్మర్లు రాజకీయంగా మరింత చైతన్యవంతులు కావాలని పిలుపునిస్తూ కుమ్మర్ల రాజకీయ చైతన్య సదస్సు తార్నాకలో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు తెలంగాణతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి శాలివాహన, ప్రజాపతి సామాజిక వర్గాల నాయకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. రానున్న రోజుల్లో రాజకీయాల్లో కుమ్మర్లకు తగిన ప్రాతినిధ్యం దక్కేలా సమిష్టిగా కృషి చేయాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కుమ్మరి సామాజిక వర్గం నుంచి సర్పంచ్లు, వార్డు మెంబర్లుగా గెలుపొందిన మొత్తం 400 మందిని శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నిడిగొండ నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ మంత్రి ధరంబీర్ ప్రజాపతి, ఐజీ పూర్ణచందర్ రావు హాజరయ్యారు. అలాగే తెలంగాణ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సిల్వర్ శంకర్, శివానంద్, రామకోటి నరేష్, జనగాం రాజు, కోదాడ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

## హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం



ఎల్బీనగర్ 18 జనవరి : తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, పద్మశ్రీ అవార్డు గ్రహీత, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను వనస్థలిపురంలో ఘనంగా నిర్వహించారు. వనస్థలిపురం పనామా గోడౌన్ ( ఎన్టీఆర్ చౌరస్తా) లోని ఎన్టీఆర్ విగ్రహానికి రాజకీయాలకు అతీతంగా ఎన్టీఆర్ అభిమానులు, పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేలపాటి రామారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వర్ధంతి వేడుకలలో మాజీ పార్లమెంటు సభ్యులు, పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కీ గౌడ్ హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి కార్యకర్తలకు, ఎన్టీఆర్ అభిమానులకు, పేద ప్రజలకు రామారావు తో కలిసి వడ్డించారు. నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్ సుజాత నాయక్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, కొడాలి గోపి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వేముల పృథ్వి చౌదరి, శాంతినికేతన్ స్కూల్స్ అధినేత గాడిపర్తి రాధాకృష్ణ , లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్స్ చైర్మన్ సోమవారపు కార్తీక్ , నాయకులు పన్యాల జైపాల్ రెడ్డి , డివిజన్ అధ్యక్షులు వేణు , శ్రీపాల్ రెడ్డి , చెన్నగౌని రవీందర్, మకుటం సదా శివుడు , టెంపుల్ డైరెక్టర్లు కవిత , భవాని శంకర్ , సాయికుమార్, నాయకులు రమేష్ నాయక్ ,గణేష్ రెడ్డి , విద్యా రెడ్డి , వినయ్ పటేల్, పోచబోయిన మహేష్ , కొల్లూరి శ్రీనాథ్ , శాలిని , అజీజ్ , శ్రీకాంత్ , గాంధీ , చందు నల్లమోతు సుధాకర్ , పాములపాటి శ్రీనివాసరావు , గాదిపర్తి గోవర్ధన్ , కర్నాటి కృష్ణమూర్తి , కర్నాటి అనిల్ , కర్నాటి ప్రసాద్ , భుజంగ రెడ్డి ఓంకార్ , మాధవరావు ,బొగ్గవరపు రామాంజినేయులు , వీరమల్లు , శ్రీను ,యువిఎన్ బాబు , గాంధీ, చందు, మురళీధర్ రెడ్డి, బబ్బురి ఆనంద్ గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, యం యస్ కుమార్, చందు గౌడ్ , పల్లె కృష్ణ,గోపాల్ రెడ్డి, శేఖర్ గౌడ్, బాలకృష్ణ యాదవ్, లక్ష్మణ్, బాబా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో, మున్సిపాలిటీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసగించిన రాష్ట్ర ప్రభుత్వం

## బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



మిర్యాలగూడ, జనవరి 18:-( వార్త మిర్రర్) : గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల తర్వాత బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు జరిగే వరకు ఇక ఎన్నికలు నిర్వహించమని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం, నేడు మాట తప్పి బీసీలను మరో మారు మోసం చేసి మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తుందని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. మొత్తం 121 మున్సిపల్ చైర్మన్ స్థానాలకు గాను బీసీలకు కేవలం 38 స్థానాలే కేటాయించారనీ, 42 శాతం కేటాయిస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం ఇప్పుడు 31శాతం కేటాయించిందన్నారు, ఒకవేళ 42 శాతం రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తే బీసీలకు 52 మున్సిపల్ చైర్మన్ స్థానాలు దక్కేవన్నారు. ఎన్నికలు జరిగే మున్సిపాలిటీలలో 2704 కౌన్సిలర్లు, కార్పొరేటర్ల ఎన్నికలు జరుగుతుంటే ఇందులో బీసీలకు కేవలం 763 మాత్రమే రిజర్వు చేశారని 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఉంటే 1150 మందికి అవకాశం ఉండేదన్నారు. మున్సిపల్ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు తగ్గించినందుకు ఈనెల 19న నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు బంటు సైదులు దోనేటి శేఖర్ సలార్ పాల్గొన్నారూ.

# మిర్యాలగూడ మున్సిపాలిటీగా మారి 42 సంవత్సరాలు




మిర్యాలగూడ జనవరి 17:- (వార్త మిర్రర్) : మిర్యాలగూడ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన 42 సంవత్సరాలలో ప్రజా ప్రతినిధులు 30 సంవత్సరాలు పరిపాలించగా, ప్రత్యేక అధికారులు సుమారు 12 సంవత్సరాలు పరిపాలించారు. గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అనంతరం 2సంవత్సరాలు ప్రత్యేక అధికారులు నాగలింగం, దశరథం, ఎన్నికల అనంతరం మర్చి 18, 1987 నుండి మార్చి 7,1992వరకు టీడీపీకి చెందిన డి.మంగ్యానాయక్ చైర్మన్ గా, మార్చి 27 1995నుండి 26 మార్చి 2000వరకు టిడిపికి చెందిన గార్లపాటి నిరంజన్ రెడ్డి, 29 మార్చి 2000 నుండి 29 మార్చి 2005 వరకు టిడిపికి చెందిన చిల్లంచర్ల విజయకుమార్, స్పెషల్ ఆఫీసర్ పాలన అనంతరం 30సెప్టెంబర్ 2005 నుండి 29సెప్టెంబర్ 2010 వరకు కాంగ్రెస్ కు చెందిన మెరుగు రోశయ్య, 30 సెప్టెంబర్ 2010నుండి 24జూలై 2012వరకు ఆర్డీఓ డి. సంజీవరెడ్డి స్పెషల్ ఆఫీసర్ గా, 25 జూలై 2012 నుండి 2 జూలై 2014 వరకు ఆర్డీఓ డి.శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికలు జరిగిన అనంతరం 3 జూలై 2014 నుండి 2 జూలై 2019 వరకు బిఆర్ఎస్ కు చెందిన తిరునగరు నాగలక్ష్మి భార్గవ్, 3జూలై 3 2019 నుండి డిసెంబర్ 22, 2019 వరకు ఆర్డీఓ జగన్నాధరావు ప్రత్యేక అధికారిగా, డిసెంబర్ 22, 2019 నుండి 27 జనవరి 2000వరకు ఆర్డీఓ రోహిత్ సింగ్ ప్రత్యేక అధికారిగా ఎన్నికల అనంతరం జనవరి 27, 2020 నుండి 26 జనవరి 2025వరకు బిఆర్ఎస్ నుండి గెలుపొందిన తిరునగరు భార్గవ్ చైర్మన్ గా ఉన్నారు. 27జనవరి 2025 నుండి నేటివరకు స్పెషల్ ఆఫీసర్లుగా ఐఏఎస్ అధికారులు జె. శ్రీనివాస్, ఎం.నారాయణ్ అమిత్ ల కొనసాగారు, తర్వాత ప్రస్తుతం నల్లగొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి కొనసాగుతున్నారు. ఎన్నికల అనంతరం స్పెషల్ ఆఫీసర్ల పాలన పూర్తయ్యి నూతన పాలకవర్గం బాధ్యతలు చేపట్టనుంది.

# శ్రీ సోమనాథ క్షేత్రంలో.. అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం

## ::: నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోనీ శ్రీ సోమనాథ క్షేత్రం లో మాస శివరాత్రి సందర్భంగా శనివారం అఖండ మహా మృత్యుంజయ యజ్ఞం నిర్వహించారు. భక్తులు దంపతులుగా యజ్ఞంలో పాల్గొన్నారు. యాగానంతరం శ్రీ సోమనాథ మహర్షి కి హారతి సమర్పించారు. ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. శ్రీ సోమనాథ మహర్షి ప్రవేశపెట్టిన మనోయోగ సాధన, ప్రకృతి శక్తి ప్రయోగం, యోగ సాధన పద్ధతులను శిక్షకుడు మండలోజు సుభాష్ చంద్ర చారి వివరించారు. 2026 సంవత్సర క్యాలెండర్ ను డాక్టర్ వేముల నరసింహబి యమున దంపతులు, సూరోజు సత్యనారాయణ, బత్తుల శ్రీశైలం చేతుల మీదుగా ఆవిష్కరించారు. శ్రీ సోమనాథ క్షేత్రం అధ్యక్షుడు బడుగు నరసింహ, ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రవీందర్, కృష్ణమూర్తి, రామ్ రెడ్డి, ఈశ్వరయ్య, బడుగు బాలరాజు, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు.



## సంస్థాన్ ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 18( వార్తమిర్రర్) : మునుగోడు నియోజకవర్గం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు గౌరవనీయులు శ్రీ నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు అవ్వారి సుబ్బారావు నేతృత్వంలో నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ గుమ్మడి అంజిరెడ్డి భువనగిరి పార్లమెంట్ అడ్ హక్ కమిటీ సభ్యులు శ్రీపతి రామ్ రెడ్డి రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్ రెడ్డి సీనియర్ నాయకుడు కుందారపు యాదయ్య వావిళ్ళపల్లి గ్రామపంచాయతీ వార్డు మెంబర్ వావిళ్ళ రేణుక సత్తయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కాటేపల్లి వెంకటేశం గౌడ్ , బొడ్డుపల్లి అంజయ్య , మోగుదాల రాములు గ్రామ శాఖ అధ్యక్షులు నీళ్ల జంగయ్య , బొల్లేపల్లి భగవంతు , అనుముల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగువారి ఖ్యాతిని ఖండాంతరాలు చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్

### ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎన్టీఆర్ వీరాభిమాని, టిడిపి సీనియర్ నాయకుడు కొడాలి గోపి



ఎల్బీనగర్ 18 జనవరి : తెలుగువారి ఖ్యాతిని ఖండాతరాలకు చాటి చెప్పిన మహోన్నత శక్తి నందమూరి రామారావు అని ఎన్టీఆర్ వీర అభిమాని, సీనియర్ నాయకులు కొడాలి గోపి ఆయన చేసిన సేవలను కొనియాడారు. 30వ వర్దంతి సందర్భంగా వనమా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ వ్యవస్థాపకులు, టిడిపి సీనియర్ నాయకులు కొడాలి గోపి ఆధ్వర్యంలో 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వనస్థలిపురం పనామా చౌరస్తా లోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎన్టీఆర్ వీర అభిమాని, టిడిపి సీనియర్ నాయకుడు కొడాలి గోపి మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి తో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొడాలి గోపి మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో కోట్లను కోట్ల అభిమానుల గుండెల్లో చెరగని ముద్ర వేశారని తెలిపారు. ఎన్.టీ.ఆర్. భారతదేశ రాజకీయాల్లో పెను సంచలనం సృష్టించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లో అధికారంలోకి తీసుకొచ్చి చరిత్ర సృష్టించాడని గుర్తు చేశారు. అనితర సాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం అని, ఆయన చేసిన సేవలను, వేసిన బాటలను గుర్తు చేస్తూ మరొక్కమారు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నానని తెలిపారు. ఎన్.టీ.ఆర్ అభిమానులు, వివిధ పార్టీలకు చెందిన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ నివాళులు అర్పించిన వారిలో చింతలకుంట డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు వాసు చౌదరి తదితరులు పాల్గొన్నారు.



## నారాయణపురం గ్రామపంచాయతీ పాలకమండలికి సన్మానం చేసిన వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర అధ్యక్షులు జల్లా మధు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి సంస్థాన్ నారాయణపురం నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ పాలకమండలి సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,వార్డు నెంబర్లకు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల అధ్యక్షులు జల్లా మధుసూదన్,సురపెల్లి వెంకటేశం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కి నూతనంగా ఏర్పడిన పాలకమండలి అహర్నిశలు కృషిచేసి నాన్నకు పురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అదేవిధంగా తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి,ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,రుద్ర భాస్కర్, ఇమ్మడి నగేష్,వార్డు మెంబర్ తదితరులు,పాల్గొన్నారు.

## అల్లీపూర్ వ్యక్తికి శస్త్ర చికిత్స నిమిత్తం ఎల్ఓసి అందజేత



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మల్యాల బాలయ్య కు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి లో మెదడు, నడుముకి సంబందించిన శస్త్ర చికిత్స జరుపుటకు, ఆర్థికంగా చికిత్స చేపించుకునే స్థోమత లేని కారణంగా ఈ విషయమై మాజీ మంత్రిజీవన్ రెడ్డి ని కలువగా 2,50,000(రెండు లక్షల యాభై వెయ్యిల రూపాయలు )ఎల్ఓసి రాష్ట్ర ప్రభుత్వం నుండి మాజీ మంత్రివర్యులు పెద్దలు జీవన్ రెడ్డి మంజూరు చేయించడం జరిగింది. అట్టి ఎల్ ఓ సి చెక్కును శుక్రవారం రోజున అల్లీపూర్ గ్రామ సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి చేతుల మీదుగా బాధితులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్యాల బాలయ్య మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి సర్పంచ్ కు ధన్యవాదములు తెలిపారు.

# ప్రజాస్వామ్యం పరీక్షలో ఉన్న వేళ బాధ్యతాయుత పాలన, నైతిక మీడియానే దేశానికి భరోసా

## యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ జితేందర్‌రావు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 18: భారత ప్రజాస్వామ్యం నేడు కీలకమైన దశను ఎదుర్కొంటోందని సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీజేఫ్) అధ్యక్షులు డా. జితేందర్ రావు తనుగుల వ్యాఖ్యానించారు. వేగంగా మారుతున్న సాంకేతిక పరిణామాలు, ఆర్థిక ఒత్తిళ్లు, సామాజిక మార్పులు, అంతర్జాతీయ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రజల విశ్వాసమే ప్రజాస్వామ్యానికి అసలైన బలమని ఆయన స్పష్టం చేశారు. ఆ విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత పాలన వ్యవస్థలపై, మీడియాపై సమానంగా ఉందన్నారు. పాలన అనేది కేవలం అధికార వినియోగం మాత్రమే కాదని, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి సమర్థవంతమైన పరిష్కారాలు అందించడమే అసలు లక్ష్యమని డా. జితేందర్ రావు తెలిపారు. ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక రంగాల్లో స్పష్టమైన ఫలితాలు కనిపించినప్పుడే పాలనకు నిజమైన అర్థం ఉంటుందన్నారు. విధాన ప్రకటనలకే పరిమితం కాకుండా అమలులో పారదర్శకత, సమానత్వం ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటి పౌరులు మరింత అవగాహనతో ప్రశ్నించే స్థాయికి ఎదిగారని, అందుకే పాలకులు స్పందనాత్మకంగా కాకుండా ముందుచూపుతో కూడిన ప్రజాకేంద్ర పాలన వైపు అడుగులు వేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి, సంస్థాగత నైతికతను కాపాడినప్పుడే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని డా. జితేందర్ రావు అన్నారు. మీడియా కేవలం వార్తలు అందించే వేదిక మాత్రమే కాకుండా ప్రజల ఆలోచనలను ప్రభావితం చేసే శక్తివంతమైన సాధనమని చెప్పారు. అయితే సంచలనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, ధృవీకరణ లేని సమాచారాన్ని ప్రచారం చేయడం జర్నలిజం విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. మీడియా ప్రభుత్వానికి భజన చేసే వేదికగా కాకుండా ప్రజల గొంతుగా మారాలని, అదే సమయంలో బాధ్యతాయుతంగా, సమతూకంతో వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. సత్యాన్వేషణే జర్నలిజం మూలసూత్రమని, రాజకీయ లేదా వాణిజ్య ఒత్తిళ్లకు లొంగకుండా నిజాన్ని ప్రశ్నించే ధైర్యమే మీడియాకు ప్రాణమని పేర్కొన్నారు. భారతదేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువతకు విమర్శాత్మక ఆలోచనతో పాటు పౌర అవగాహన లేకపోతే జనాభా ప్రయోజనం నిరాశగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో యువత భాగస్వామ్యం పెరిగినప్పుడే దేశం ముందుకు సాగుతుందని తెలిపారు. బాధ్యతాయుత పాలన, నైతిక మీడియా, అవగాహన కలిగిన పౌరులుఈ మూడు నిలువ స్తంభాలపై నిలబడినప్పుడే భారత ప్రజాస్వామ్యం దీర్ఘకాలికంగా వికసిస్తుందని డా. జితేందర్ రావు తనుగుల స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి.. ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 18 : ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ విజయ్ మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తంగడపల్లి రోడ్ లో అరైవ్ అలైవ్ కార్యక్రమ నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. అదేవిధంగా కారు నడిపే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఆటో డ్రైవర్లకు కూడా అవగాహన కల్పించి, పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్క ఆటోకు తప్పనిసరిగా సంబంధిత కాగితాలు ఉండాలని తెలిపారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యపానం సేవించి వాహనాలు నడపొద్దని హెచ్చరించారు. అజాగ్రత్తతో వాహనాలు నడిపి, మీ కుటుంబ సభ్యులను వీధిపాలు చేయొద్దని సూచించారు. సురక్షితంగా ప్రయాణించి, సుభిక్షంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు పరశురాములు, శంకర్ తదితర పోలీస్ సిబ్బంది, తదితర ప్రయాణికులు ప్రజలు పాల్గొన్నారు.

# కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

మిర్యాలగూడ , జనవరి 18:-( వార్త మిర్రర్) : విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు వర్ధంతిని ఆదివారం మిర్యాలగూడ కమ్మవారి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మిర్యాలగూడ సాగర్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పమాలఅలంకరణ చేసి అంజలి ఘటించారు. ఎన్టీఆర్ చిరస్మరణీయుడని బడుగు బలహీన వర్గాలతో మమేకమై తెలుగువారి గుండెల్లో నిలిచిపోయారన్నారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ రోగులకు బ్రెడ్ , పండ్లు, ఆశాజ్యోతి మానసిక వికలాంగుల స్కూల్లో బ్రెడ్ పండ్లు అందించారు. జ్యోతి హాస్పిటల్స్ లో ఎన్టీఆర్ ఆశయాల మేరకు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాలలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడి.రవికుమార్, బిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ డాక్టర్ ముమ్వా హర్ష, కమ్మవారి సంఘం నాయకులు పరిమి రామావతారం, వింజం శ్రీధర్, కూనల గోపాలకృష్ణ, జంపాల సురేష్, తుమ్మల ఫణికుమార్, గుర్రం వెంకటరత్నం, అబ్బూరి వరప్రసాద్, పూనాటి లక్ష్మీనారాయణ, రావులపల్లి శంకర్, అనపర్తి గంగాధర్, చిన్నం రమేష్, పచ్చ కిరణ్, పచ్చ రమేష్ , సాదినేని శ్రీనివాస్, బండారు శ్రీనివాస్, ఉన్నం బిక్షమయ్య, పోట్ల వెంకటేశ్వర్లు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు





## కిష్టంపేట్ లో గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 18 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో సర్పంచ్, ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి క్రికెట్ లీగ్ పోటీలను అదివారం రోజున నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంజయ్య గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని పేర్కొన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇట్టి క్రికెట్ టోర్నమెంట్ లో ప్రథమ స్థానం లో తిరుపతి టీమ్ నిలిచారు. ప్రథమ బహుమతి రూ.5000/-, రెండవ స్థానం లో మ్యాకల మారుతి టీం గెలుపొందారు. ద్వితీయ బహుమతి 2500/- గా ప్రకటించడం జరిగింది. ఉప సర్పంచ్ చాంద్ పాషా, వార్డ్ మెంబర్లు మ్యాకల రాజు, ముల్క విజయ్, నాయకులు జోగినిపెల్లి తిరుపతి గౌడ్, హైమద్,కందుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టిఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ,జనవరి 18:- (వార్త మిర్రర్) : మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నట సార్వాభౌమ నందమూరి తారకారామారావు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ ముందు సాగర్ రోడ్డు పై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టిఆర్ పేదలకు చేసిన సేవలను స్మరించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్‌లో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 18 : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగు జాతి ఆరాధ్య దైవం,విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని జగిత్యాల జిల్లా అడ్ హాక్ కమిటీ కన్వీనర్ సోమ నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో గల తెలుగుదేశం పార్టీ జెండా గద్దె వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి 30వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్టీఆర్ సామాన్య ప్రజలను పేదలను బడుగు బలహీన వర్గాల వారిని రాజకీయ నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను నిర్మూలించి దొరతనాన్ని ఉక్కుపాదంతో అణిచివేసి ప్రతినిత్యం ప్రజల అవసరాలు తెలుసుకుని అభివృద్ధి దిశలో నడిపిన ఏకైక ముఖ్యమంత్రి ఎన్టీఆర్ అని కొనియాడారు. డ్వాక్రా మహిళ సంఘాలకు నాంది పలికి మహిళలంటే ఆదిపరాశక్తి మహిళలకు ప్రతి రంగంలో 50 శాతం రిజర్వేషన్ ఉండాలని ప్రతి రంగంలో ముందుండాలని మహిళలను ప్రోత్సహించిన మహా యోధుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. అనంతరం స్వీట్లు పండ్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ సాహెబ్ హుస్సేన్, కల్లెడ రాజరెడ్డి, బొల్లారపు రాజేశం, ఎస్.కె మున్వర్, మహమ్మద్ యూనిస్ ఖాన్, ఎలిగేటి చంద్రశేఖర్, సిద్దల భీమయ్య, పల్లికొండ శ్రీను, తెలుగుదేశం పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్చర్ల వద్దు.. ఊర్కొండను కల్వకుర్తిలోనే ఉంచాలి

కల్వకుర్తి, జనవరి 18 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలాన్ని కల్వకుర్తి నియోజకవర్గంలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉద్యమం ఆదివారం 9వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్, జేఏసీ నాయకులు నిరంజన్ గౌడ్ నాయకత్వంలో కొనసాగుతోంది. ఈ ఉద్యమానికి ఆదివారం ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ దీక్షలు ఎలాంటి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం కాకుండా, ఊర్కొండ మండల ప్రజల సౌకర్యార్థం, పరిపాలన సౌలభ్యం కోసం నిర్వహిస్తున్న ఉద్యమమని తెలిపారు. పార్టీలు, జెండాలు పక్కన పెట్టి ప్రజల ప్రయోజనాల కోసమే ఈ ఉద్యమం సాగుతోందని అన్నారు. ఊర్కొండ ప్రాంత ప్రజల ఓట్లతోనే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గెలుపొందారని గుర్తు చేస్తూ, ఈ అంశంపై ఆయన స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ కనుగుల జంగయ్య, అరవింద్ గౌడ్, బోల్గాం నరేందర్ గౌడ్, పరమేష్, కటికం ఆనంద్ గౌడ్, రాజ్ నారం రెడ్డి, సురేందర్ (వార్డు సభ్యులు), రాంసాగర్, మావిల్ల పెంటమ్మ, బాలకృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ద



## చేర్యాకర్‌లో ఘనంగా ఈదమ్మామందాత బ్రహ్మోత్సవాలు

కల్వకుర్తి వెల్దండ జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:-వెల్దండ మండలం చేర్యాకర్ గ్రామపంచాయతీలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ ఈదమ్మామందాత బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక వస్త్రాలంకరణ చేసి, వైదిక పూజలు నిర్వహించారు. అనంతరం గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు దేవాలయాలతో విడదీయరాని అనుబంధం కలిగి ఉన్నాయని అన్నారు. గ్రామాల్లోని దేవాలయాలు కేవలం ఆరాధనా స్థలాలే కాకుండా సామాజిక ఐక్యతకు, సాంస్కృతిక పరిరక్షణకు కేంద్రాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, దేవాలయాల అభివృద్ధితో పాటు పండుగలు, బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ద్వారా యువతలో సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా యువతలో ఉత్సాహాన్ని పెంపొందించేందుకు నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలైన యువకులకు గోలి శ్రీనివాస్ రెడ్డి, ఎద్మ సత్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేశారు.




## సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ఉద్యమిస్తాం ...జింకల మల్లేష్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు అయ్యే వరకు ప్రజలతో కలిసి తాము ఉద్యమిస్తామని బీఆర్ఎస్ నాయకులు జింకల మల్లేష్ పేర్కొన్నారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే అడ్డుకోవడం సరి కాదన్నారు. మాజీ మంత్రి,సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ పిలుపు మేరకు సికింద్రాబాద్ లో నిర్వహించిన సికింద్రాబాద్ బచావో శాంతియుత ర్యాలీ చేస్తుండగా పోలీసులు అరెస్టు చేయడం దారుణం అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో తాము ఇలాంటివి ఎన్నో చూశామని ఉద్యమాలు తమకు ఏమి కొత్త కాదన్నారు. న్యాయపరంగా అయినా సరే తాము పోరాడి తీరుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీఆర్ఎస్ నాయకులు జింకల మల్లేష్, గుండెల్లి మధుకర్, వరికుప్పల శ్యామ్, శంకర్ అంగడి బజార్, రవి రూపాని, శివ, రాజు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## తార్నాక ప్రధాన రోడ్డుపై ట్రాఫిక్ నియమాలపై వాహనదారులకు అవగాహన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 18 : ఓయూ సిటీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు తార్నాక లోని రాజ్యాభి లేఖ యూటర్న్ వద్ద ప్రజలకు, వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం లక్ష్యశీ అని ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వాహనదారులకు,ఆటో డ్రైవర్లకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం (డ్రంక్ అండ్ డ్రైవ్), తప్పు దారిలో డ్రైవింగ్ (రాంగ్ సైడ్ డ్రైవింగ్), వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగం, ట్రిపుల్ రైడింగ్, స్టాప్ లైన్ దాటడం, సిగ్నల్ జంపింగ్, మల్టీ టోన్ హార్న్ లేదా సైరన్ వినియోగం, మైనర్లు వాహనాలు నడపడం వంటి ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాలు, చట్టపరమైన చర్యలపై వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించి ప్రాణాలను కాపాడుకోవచ్చని పోలీసులు తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడిపి రహదారి భద్రతకు సహకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.